TIMES OF VARTHA (19-03-24)f_times of varha main (13-2).qxd 3/19/2024 6:08 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ| మంగళవారం, 19 - మార్చి - 2024| సంపుటి : 16| సంచిక : 254| పేజీలు 07 | వెల : 6/-

దేశ ప్రయోజనాల కోసమే పనిచేసే

బీజేపీని ఆశీర్వదించండి..

- దోపిడీ దొంగల్ని వదలం : ప్రధాని మోదీ
- తెలంగాణను దోచుకున్న వారెవరైనా సరే వదిలేది లేదు.. ఇది మోదీ ఇస్తున్న గ్యారంటీ
- జగిత్యాల విజయ సంకల్ప సభలో ప్రధాని పిలుపు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై ధ్వజం
- రెండూ అవినీతి పార్టీలే.. ఇద్దరూ తోడు దొంగలే
- కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారింది.. ఇక్కడి డబ్బును ఢిల్లీ పెద్దలకు పంపుతున్నారు
- లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల పని అయిపోతుంది

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'తెలంగాణను దోచుకున్న వారెవరైనా సరే వదిలేది లేదు. ఇది నరేంద్ర మోదీ ఇస్తున్న గ్యారంటీ. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ అవినీతి పార్టీలే. ఇద్దరూ తోడు దొంగలే. కాబట్టి తెరవెనుక స్నేహాలతో పరస్పరం సహకరించుకుంటున్నాయి. తెలంగాణ కాంగ్రెస్‌కు ఏటీఎంలా మారింది. ఇక్కడి డబ్బును ఢిల్లీ పెద్దలకు పంపుతున్నారు. కుంభకోణాల కోసం పనిచేసే కుటుంబ పార్టీల్లా కాకుండా, దేశ ప్రయోజనాల కోసమే పనిచేసే బీజేపీని ఆశీర్వదించండి. అబ్‌కీ బార్.. 400 పార్. తెలంగాణ కోసం అనేక పనులు చేశాం, వచ్చే సర్కారులో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తాం..' అని ప్రధాని మోదీ చెప్పారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని గీతా విద్యాలయం మైదానంలో నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడారు.

శక్తి ఆశీర్వాదం ఎవరికో జూన్ 4న తెలుస్తుంది

'మే 13న తెలంగాణ ఓటర్లు సరికొత్త చరిత్ర సృష్టించనున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను బీజేపీ చిత్తు చేస్తుంది. తెలంగాణలో బీజేపీకి రోజురోజుకూ ఆదరణ పెరిగిపోతోంది. రాష్ట్రంలో ఇటీవల రూ.56 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించాం. జూన్ 4న 400 ఎంపీ సీట్లు దాటేస్తాం అని దేశమంతా అంటోంది. వికసిత్ తెలంగాణ, వికసిత్ భారత్ కోసం, పేదల అభ్యున్నతి, రైతుల సంక్షేమం, యువతకు అవకాశాలు, మహిళా అభివృద్ధి, ఆత్మ నిర్భర్ భారత్ కోసం, దేశం మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా అవతరించేందుకు.. "400 ఎంపీ సీట్లు దాటాలి.. బీజేపీకి ఓటు వేయాలి" (అని తెలుగులో పిలుపునిచ్చారు). తెలంగాణ ప్రజలు "అబ్ కీ బార్.. చార్ సౌ పార్" అని నినదిస్తున్నారు. శక్తిని వినాశనం చేసేవాళ్లకు.. శక్తిని పూజించే వాళ్లకు మధ్య పోరాటం జరుగుతోంది. శక్తిని ఖతమ్ చేస్తానన్న రాహుల్ గాంధీ ఛాలెంజ్‌ను నేను స్వీకరిస్తున్నా. శక్తి ఆశీర్వాదం ఎవరికి ఉందో జూన్ 4 న తెలుస్తుంది..' అని ప్రధాని అన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ తెరవెనుక స్నేహితులే

'తెలంగాణ.. ఆంగ్లేయులు, రజాకార్లతో పోరాడిన నేల. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలను దోచుకుంది. ఒక దోపిడీదారు.. మరో దోపిడీదారుపై పోరాడలేరు. అందుకే బీఆర్ఎస్ దోపిడీపై కాంగ్రెస్ మౌనం వహిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇద్దరూ తెరవెనుక స్నేహితులే. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ పని అయిపోతుంది. తెలంగాణ కలలను కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు నాశనం చేశాయి. ముఖ్యంగా ప్రజల భావోద్వేగాలతో బీఆర్ఎస్ చెలగాట మాడింది. ఇక అధికారంలోకి రాకముందు అనేక మాటలు మాట్లాడిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం సహా దేనిపైనా విచారణ చేయడం లేదు. హామీలు అమలు చేయని కాంగ్రెస్‌ను బీఆర్ఎస్ పార్టీ నిలదీయడం

మిగతా 8లో..

సార్వత్రిక ఎన్నికల ముందు

కవిత అరెస్ట్ వ్యూహాత్మకమా?

- బీఆర్ఎస్, బీజేపీ దోస్తీ లేదనటానికే కవిత అరెస్టా?
- ఈ పరిణామాలతో ఎన్నికల్లో లబ్ధి పొందేదేవరో ?

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ముమ్మరంగా ఎన్నికల ప్రచార సభలలో పాల్గొనుచుండగా, మరో వైపు ఈడి మాత్రం తనదైన శైలిలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు ఎమ్మెల్సీ కవితను వ్యూహాత్మకంగా అరెస్టు చేసి ఢిల్లికి తరలించిన విషయం తెలిసిందే. ఈ ఆకస్మిక పరిణామంతో రాష్ట్ర ప్రజలు ఉలిక్కిపడ్డారు. ప్రతి ఒక్కరూ టీవీల ముందు కూర్చుని కవిత లైవ్ వార్తలను వీక్షించడం నేటికీ కొనసాగుతుంది. ఢిల్లి లిక్కర్ స్కాం విషయానికొస్తే..ఢిల్లి ప్రభుత్వం 2020లో శ్రీకారం చుట్టిన లిక్కర్ పాలసీని జనవరి 5 2021లో మంత్రుల బృందం మార్చి 2021న సిఫారసు చేసింది. ఈ మేరకు ఆప్ ప్రభుత్వం 2021మే 21న ఆమోద ముద్ర వేసింది. ప్రభుత్వ సిఫారసు మేరకు ఢిల్లి లెఫ్ట్ నెంట్ గవర్నర్ ఆమోదముద్ర వేయడం జరిగిన విషయం కూడా తెలిసిందే.. కాగా 2022లో ఢిల్లి ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా నియమితులు కాగానే, లిక్కర్ పాలసీలో చోటు చేసుకున్న అవకతవకలను గుర్తించి ఢిల్లి లెఫ్టెంట్ గవర్నర్ కు నివేదికను పంపింది. అప్పట్లో నార్త్ గ్రూప్, సౌత్ గ్రూప్ మధ్య ఏర్పడ్డ పంచాయతీ చిలికి చిలికి వానగ మారడంతో 22 జూల్కె 2022 నుండి సిబిఐ ఈ కేసులో దర్యాప్తు ప్రారంభించి ఢిల్లి ఆఫ్, కేసిఆర్ ప్రభుత్వాలకు సవాలు విసిరింది. సిబిఐ పలువురు మంత్రులపై కేసు నమోదు చేయడం, పిఎంఎల్ ఏ చట్టం పరిధిలో ఈ కేసును తెచ్చి సిబిఐ, ఈడి లు ఉమ్మడిగా దర్యాప్తు ప్రారంభించారు. పలువురి పై కేసు నమోదు చేసి అరెస్టుల పర్వానికి నాంది పలికింది. కల్వకుంట్ల కవిత పేరు దేశవ్యాప్తంగా వెలుగులో వచ్చింది. నాటి నుండి నేటి వరకు చోటు చేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో కవిత కేసు ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కిపోతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధినేతల మధ్య ఫోటో చూపిన రాజకీయ విభేదాలు మధ్య

మిగతా 8లో..

టైమ్స్ ఆఫ్ వార్తలకు స్పందన

7లో..

- మున్సిపల్ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు
- ఎట్టకేలకు స్పందించిన వక్ఫ్ బోర్డు
- అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు పోలీస్ సిబ్బంది సహకారం కోరిన వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్
- ప్రైవేట్ హోటల్లు, షాపుల యజమాల్లో రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు
- వేసవిలో తాగునీటి ఎద్దడి నిర్మూలనకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- బంజారాహిల్స్‌లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేతకు డిస్మాండిల్ నోటీసుల జారీ
- భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజల రెడ్డి హెచ్చరిక

కవిత రూ.100 కోట్లిచ్చారు

- ఢిల్లీ లిక్కర్ పాలసీలో లబ్ధి పొందేలా డీల్
- కేజ్రీవాల్, సిసోడియాలతో కలిసి కుట్ర
- దర్యాప్తులో తేలినట్లు ఈడీ అధికారిక ప్రకటన
- సోదాల టైంలో కవిత బంధువులు, సన్నిహితులు అడ్డుకున్నారని వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పన, అమలులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అగ్రనేతలైన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాలతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కుట్రపన్నినట్లు దర్యాప్తులో తేలిందని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) వెల్లడించింది. ఈ ప్రయోజనాలకు బదులుగా కవిత, ఆప్ నేతలకు రూ.100 కోట్లు చెల్లించడంలో పాలుపంచుకున్నారని స్పష్టం చేసింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 రూపకల్పన, అమలులో అవినీతి, కుట్రల ద్వారా హౌల్ సేలర్స్ నుంచి కిక్ బ్యాక్ రూపంలో నిరంతరం అక్రమంగా నిధులు ఆప్‌కు మళ్లించబడ్డట్లు తెలిపింది. ఈ కుట్ర ద్వారా కవిత, ఆమె భాగస్వాములు ఆప్‌కు చెల్లించిన మొత్తాన్ని తిరిగి పొందాల్సి ఉందని పేర్కొంది. ఈ మొత్తం కుట్రలో లాభాలు/ వసూళ్ల వివరాలు మరిన్ని తేలాల్సివుందని వెల్లడించింది. ఈ మేరకు సోమవారం ఈడీ కార్యాలయం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈ నెల 15 న హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో సోదాల అనంతరం ఎమ్మెల్సీ కవితను ఈడీ (హెచ్ క్యూఆర్ఎస్) ఆఫీస్ అదుపులోకి తీసుకుందని తెలిపింది. 16వ తేదిన స్పెషల్ కోర్టు కస్టోడియల్ ఇంటరాగేషన్ కోసం ఈనెల 23 వరకు ఈడీ కస్టడికి అప్పగించిందని వెల్లడించింది. కాగా ఆమె ఇంట్లో సోదాలు జరుగుతోన్న సందర్భంలో కవిత బంధువులు, సన్నిహితులు ఈడీ అధికారుల విధులకు ఆటంకం కలిగించారని పేర్కొంది.

రూ. 128.79 కోట్లు సీజ్

ఈ కేసులో ఇప్పటి వరకు ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, ముంబై, తదితర ప్రాంతాలతో సహదేశ వ్యాప్తంగా 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు తెలిపింది. ఆప్‌కు చెందిన మనీష్ సిసోడియా, సంజరు సింగ్, విజరు నాయర్‌తో సహా 15 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించింది. రూ. 128.79 కోట్లు సీజ్ చేసినట్లు స్పష్టం చేసింది. ఈ కేసులో ఒక ప్రాసిక్యూషన్(నేరారోపణ), 5 సప్లమెంటరీ కంప్లైట్స్‌ను దాఖలు చేసినట్లు ఈడీ పేర్కొంది.

మిగతా 5లో..

'హోం ఓటింగ్'కు ఏప్రిల్ 22లోగా దరఖాస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. ఈసారి 85 ఏళ్లపై బడిన వారికి హోం ఓటింగ్ అవకా శం ఉంటుందని, ఇంటి వద్ద ఓటింగ్ కోసం ఫారం డీ పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు అర్హులైన వారు ఏప్రిల్ 22 వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సోమవారం తమ కార్యాలయంలో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడుతూ వచ్చే ఎన్నికల కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, సమస్యాత్మక ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల కోసం 1.85 లక్షల మంది సిబ్బంది సేవలు వినియోగించుకోనున్నట్లు ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం ఆర్వో, డిఇవో, పోలీసు, అధికారులకు డిల్లీలో శిక్షణ తరగతులు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో 90వేల పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఏర్పాట్లు పూరి చేసినట్లు, అసెంబ్లీ ఎన్నికల తరువాత 8.58 లక్షల ఓట్లు తొలగించామని, పోలీసు సిబ్బంది పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారన్నారు. ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో రోడ్ షోలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని ,రద్దీ ప్రాంతాల్లో రోడ్‌షో నిర్వహించరాదని తెలిపారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు సౌండ్ స్పీకర్లు వాడొద్దని, ఎవరైనా రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో 3.30 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, 85 ఏళ్లు దాటిన వృద్ధులు 1.94 లక్షల మంది, దివ్యాంగ ఓటర్లు 5.26 లక్షల మంది ఉన్నట్లు వివరించారు. నామినేషన్ల ఉప సంహరణ గడువు ముగిసిన తరువాత 3, 4 రోజుల్లో హోమ్ ఓటింగ్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కోసం ఈసారి 48 వేల వీవీ ప్యాట్లు అవసరమని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికకు 500 ఇవిఎంలు, 500 వీవీ ప్యాట్లు అవసరమవుతాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 1.85 లక్షల మందితో పాటు అదనంగా మరో 25 వేల మంది సిబ్బంది నియమిస్తున్నట్లు వివరించారు. పిర్యాదుల సి విజల్ యాప్ ద్వారా కాని, 1950కి ఫిర్యాదు చేయవచ్చన్నారు. రోడ్‌షోలు సెలవు రోజుల్లో , రద్దీ ఉన్న ప్రాంతాల్లో అనుమతిలేదన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 19-03-2024

పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:
ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఏరియా సింగరేణి అధికారులు తెలిపారు. సోమవారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి,ఐఈడి డివైజిఎం రాజన్న,డివైపిఎం మైత్రేయ బంధు లు మాట్లాడుతూ,ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు 45క్వార్టర్ లను ప్రకటించగా,వీటికి 45మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, సీనియార్టీ ప్రకారం ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ విభాగం సిబ్బంది,ఎస్ అండ్ పిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరకత శివాలయాన్ని దర్శించుకున్న ఉజ్జయిని మహంకాళి నాగసాధువులు

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగాన్ని సోమవారం మధ్యప్రదేశ్ రాష్ట్ర ఉజ్జయిని మహంకాళి ఆలయ నాగ సాధువులు దర్శించుకున్నారు. నాగ సాధువులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. నాగ సాధువులు మాట్లాడుతూ మరకత లింగం మహిమ కలిగినదని, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం అని అన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆలయ కమిటీ చైర్మన్ దయాకర్ స్వామి, ఆలయ చైర్మన్ సదానందం గౌడ్, హనుమంతు ఉన్నారు.

ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సీఐ హబీబుల్లా ఖాన్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ హబీబుల్లా ఖాన్ అన్నారు. సోమవారం శంకర్పల్లి మండలం మహాలింగాపురం గ్రామంలో ఆన్లైన్ మోసాలు అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చే వారి తీసుకునే వారి గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శంకర్పల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో కొందరు వ్యక్తులు అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి అప్పు తీసుకున్న వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, డబ్బులు సమయానికి కట్టని సమయంలో వారి వద్ద నుండి వారి యొక్క వాహనాలను కానీ ఇతర వస్తువులను కానీ తీసుకొని వెళుతున్నారని మా దృష్టికి రావడం జరిగింది. అయితే ఎవరైనా అధిక వడ్డి లకు డబ్బులు ఇచ్చి వారు ఇవ్వని స్థితిలో డబ్బులు తీసుకున్న వారిని ఇబ్బందులకు గురి చేసినట్లయితే అది కూడా చట్ట రిత్య నేరమే అవుతుంది కాబట్టి ఇట్టి విషయం దృష్టిలో ఉంచుకొని ఇలాంటి చర్యలకు పాల్పడకుండా సూచించారు. మొన్న జరిగిన సంఘటన అందరికీ తెలుసు టంగుటూరు గ్రామంలో రవీందర్ అనే వ్యక్తి చుట్టుపక్కల వారి తో ఆన్లైన్లో డబ్బులు పెట్టించి వారికి కొన్ని రోజులు అధికంగా వడ్డీ రావడంతో అందరూ ఆశపడి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టడం వలన కొన్ని రోజులకు అట్టి ఆన్లైన్ ఆప్ క్లోజ్ చేయడంతో డబ్బు పెట్టినవారు రవీందర్ ను అడగడంతో అదే విధంగా కొంతమంది రవీందర్ ను డబ్బులు డిమాండ్ చేయడంతో వారి బాధలు భరించలేక తన ముగ్గురు పిల్లల్ని చంపేసి తాను కూడా ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసినది అందులో రవీందర్ ను ఇబ్బంది పెట్టిన వారిని డబ్బులు డిమాండ్ చేసిన వారిని కొంతమందిని అరెస్ట్ చేసి పంపినారు. ఇప్పటికైనా ప్రజలు ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రియాస్ సీఈవో శ్రీలత గౌడ్‌కు ఉత్తమ మహిళా అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - సికింద్రాబాద్:

సమాజంలో గుర్తింపు తెచ్చుకున్న మహిళలకు ఉమెన్ ఎర్జీ ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా అవార్డు-2024 పేరుతో శ్రియాస్ ఫౌండర్ మరియు సీఈవో శ్రీలత గౌడ్ ను గచ్చిబౌలిలోని నితం ఇన్స్టిట్యూట్ లో ఘనంగా సత్కరించారు. నేటి తరం మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న తెలంగాణకు చెందిన పలువురి మహిళలను ఎంపిక చేశారు. శ్రియాస్ సీఈఓ శ్రీలత గౌడ్ కు ఈ అవార్డు వరించింది. నాలుగు బ్రాంచీలు ఏర్పాటు చేసి నిరుద్యోగ మహిళలకు ఉద్యోగాలు కల్పిస్తున్నందుకు శ్రీలత గౌడ్ ను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా సక్సెస్ ఫుల్ సీఈవో శ్రీలత శ్రావణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరికొన్ని బ్రాంచీలు ఏర్పాటు చేసి నిరుద్యోగ మహిళలకు ఉపాధి కల్పిస్తానని భరోసా ఇచ్చారు.

రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అత్యాధునిక పద్ధతితో సులువైన శస్త్ర చికిత్స

యశోద హాస్పిటల్ లో 400 పై చిలుకు రోబోటిక్ సర్జరీలు విజయవంతంగా పూర్తి

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతి హాస్పిటల్ లో ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాం

సీనియర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ కీ హెూల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అత్యాధునిక పద్ధతితో సులువైన ఆపరేషన్ అని, రోబోటిక్ ద్వారా సర్జరీ చేయడం ద్వారా మన్నిక ఎక్కువగా ఉంటుందని సీనియర్ ఆర్థోపెడిక్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ కీ హెూల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు. జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ ఇంప్లాంట్స్ వాడడం మా ప్రత్యేకత అన్నారు. ప్రతి నెల మొదటి మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతి (లక్ష్మారెడ్డి) హాస్పిటల్లో వైద్య సేవలు అందించనున్నమన్నారు. ఈ సందర్భంగా నగరంలోని నిఖిల్ సాయి హెూటల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సునీల్ మాట్లాడుతూ... గాంధీ మెడికల్ కళాశాలలో విద్యనభ్యసించి ఆ తర్వాత పది సంవత్సరాల పాటు లండన్ లో అత్యాధునిక పద్ధతుల ద్వారా ట్రైనింగ్ పొందినట్లు తెలిపారు. 2014లో భారత దేశానికి తిరిగి వచ్చానని, లండన్ లో అభ్యసించిన అత్యాధునిక పద్ధతులు ఇప్పుడు యశోద హాస్పిటల్ లో అందుబాటులోకి తెచ్చామన్నారు. రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అనే అత్యాధునిక పద్ధతి ఈ మధ్యకాలంలో వచ్చిన నూతన పద్ధతి అని, ఈ పద్ధతిని సైతం పేషంట్లకు అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు అన్ని రకాల ఆపరేషన్లు కలిపి 15 వేలకు పైగా విజయవంతంగా పూర్తి చేసానని తెలిపారు. ఇందులో 400 పైచిలుకు రోబోటిక్ సర్జరీలు పూర్తి అయ్యాయని, భారతదేశంలో తాను చేస్తున్న సేవలు గుర్తించి వైటింగ్ హాస్పిటల్ (మాంచేస్టర్ - యుకే) వారు ఆరు నెలల క్రితం నా సేవలకు గాను గోల్డ్ మెడల్ తో ప్రశంసించారన్నారు. అతి తక్కువ ఖర్చుతో యశోద హాస్పిటల్స్ లో సర్జరీ పూర్తవుతుందన్నారు. మోకాళ్ల అరుగుదల అనేది మనము రోజు చూస్తూనే ఉన్నామని దానిని అలా వదిలేస్తే తర్వాత రోజుల్లో బాత్రూంకు నడవలేని పరిస్థితిలో ఎదురయ్యే సమస్యల కారణంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎవరైనా ఆఖరి రోజు వరకు కూడా మన పనులు స్వతహాగ తామే చేసుకునే విధంగా ఉండాలన్నారు. అందుకోసం ఈ సర్జరీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మోకాళ్ళ అరుగుదలకు పలు రకాల చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని, మొదటి రెండు స్టేజీలలో ఇంజక్షన్ తీసుకోవచ్చని, కానీ ఆఖరి 2 స్టేజీలలో పని చేయదని ఆయన స్పష్టం చేశారు. ఎందుకంటే అప్పటికి గుజ్జు మొత్తం పోయి ఇంకా కొత్త గుజ్జు రాదని ఆయన వివరించారు. చాలామంది శస్త్ర చికిత్సకు భయపడి ఇంజెక్షన్ మాత్రమే చేసుకొని చాలా మోసపోతున్నారని, మీరు త్వరగా ఈ మోకాళ్ల అరుగుదలకు కనుక్కొని శస్త్ర చికిత్స చేసుకోవడం ఉత్తమం అన్నారు. మొదటి స్టేజిలో ఇంజక్షన్ పనిచేస్తాయని మోకాల మార్పిడి అనేది మన ఇండియాలో చాలా సంవత్సరాల నుంచి చేస్తున్నామన్నారు.

అధునాతన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని, అందులో రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అనేది ఒక కొత్త శస్త్ర చికిత్స అని, మామూలుగా చేతులతో సర్జరీలు చేస్తున్నప్పుడు కొన్నిసార్లు అందులోని ఆంగిల్స్ లో తేడా రావచ్చని, అదే రోబోటిక్ తో చేస్తే కచ్చితంగా సరైన కటింగ్ విధానం బాగుంటుందని, ప్రెషిషన్ చాలా బాగుంటుందని అన్నారు. ఉదాహరణకు మనం వినియోగించే పాదరక్షలు సరిగ్గా వాడకపోతే ఒకవైపు తొందరగా అరుగుతుందని దానివల్ల వెంటనే చెప్పులు మార్చుకుంటామని అన్నారు. అలాగే మోకాలు కూడా అరుగుదలను గుర్తించి మార్పిడి చేయాల్సి ఉంటుందని, అందుకనే ఈ రోబోటిక్ సాయంతో చేస్తే ఎక్కువ రోజులు మన్నిక వస్తుందని అన్నారు. ఇప్పుడు మేము చేసే పరికరం జిర్కోనియం, అజ్జీనీయం పద్ధతని, ఇది ప్రపంచంలోనే బెస్ట్ ఇంప్లాంట్ మెటీరియల్ అని అన్నారు. దీనితో ఎక్కువ రోజులు మన్నిక, ఎక్కువ రోజుల లైఫ్ టైం ఉంటుందని, మరొక శస్త్ర చికిత్స చేయకుండా ఉపయోగపడుతుందని వివరించారు. అందుకని మేము ఇప్పుడు లేటెస్ట్ పరికరం టెక్నాలజీతో సర్జరీలు చేస్తున్నామన్నారు. చికిత్స పొందిన వారి సైతం చాలా సంతృప్తిగా ఉంటున్నారని, నొప్పి తక్కువగాను కట్టింగ్ చిన్నదిగా ఉండటంతో త్వరగా కోలుకుంటున్నారన్నారు. అన్నిటికన్నా ముఖ్యంగా ఫిజియోథెరపీ అందరికీ భయం కానీ ఈ రోబోటిక్ వలన అలా ఉండదని, మొదటిగాని మోకాలు మూమెంట్ ఇస్తామని అన్నారు. ఫిజియోథెరపీ చేయడం చాలా సులువని, ఈ రోబోటిక్ వలన ఇలా చాలా ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. అనంతరం రోబోటిక్ సర్జరీ చేయించుకున్న బాన్సువాడకు చెందిన పేషంట్ అమృతం గంగాధర్ మాట్లాడుతూ.. మోకాలు ఆపరేషన్ చేయించుకోవాలని ఉన్నా ఎలా ఉంటుందో అని కొంచెం భయం ఉండేదని పోచారం శ్రీనివాస్ రెడ్డితో పాటు మా బంధువులు ఒకరు చేయించుకున్న విషయాన్ని తెలుసుకొని యశోద హాస్పిటల్ లో డాక్టర్లను సంప్రదించానన్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఒక కాలికి శస్త్ర చికిత్స చేసుకున్నానని, 2023 మే నెలలో రోబోటిక్ ద్వారా మరొకసారి చేసుకున్నానని, రోబోటిక్ ద్వారా తక్కువ సమయంలో నయమైందని ఆయన తెలిపారు. ఒకేరోజు లో కాలకృత్యాలకు వెళ్లానని అన్నారు. నొప్పి తక్కువగా ఉందని అన్నారు. యశోదలో అత్యాధునికమైన పరికరాలతో పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆపరేషన్లు చేయడం వీరి ప్రత్యేకత అన్నారు. ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతి హాస్పిటల్ లో ఈ అరుదైన శస్త్ర చికిత్సలు అందించేందుకు ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీని ప్రకటించాలి

కాంగ్రెస్ పట్టణ నాయకులు మంద తిరుమల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా దివంగత కాకా వెంకటస్వామి మనమడు, చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ కు ఇవ్వాలని పట్టణ కాంగ్రెస్ నాయకుడు మంద తిరుమల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు.సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు అయిన మంథని, చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, రామగుండం పెద్దపల్లి,ధర్మపురిల లోని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ సీటు గడ్డం వంశీకృష్ణ కు కేటాయిస్తే ఆయన భారీ మెజార్టీతో గెలుస్తాడని, వంశి అభ్యర్థిత్వానికి మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్, పార్టీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంఛార్జి దీపదాస్ మున్షీ లు వంశీ కి ఎంపీ సీటు కేటాయించాలని కోరారు. రాష్ట్ర, దేశ రాజకీయాలు ఏలిన రాజకీయ కురవృదుడు,మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి(కాకా) నుండి మొదలుకొని నేటి చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లు పేద ప్రజల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. సింగరేణి 400 కోట్లు అప్పులతో మూత పడే సమయంలో కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి,రుణాన్ని మాఫీ చేయించిన ఘనత కాకా వెంకటస్వామికి దక్కుతుందని, బొగ్గు గని కార్మికులకు పించన్ అమలులో వెంకటస్వామి కృషి మరువలేనిదని తెలిపారు. జైపూర్ విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటులో , ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో,రామగుండం యూరియా ఎరువుల కర్మాగారం ఏర్పాటుకై 10 వేల కోట్ల రూపాయల రుణమాపి చేయించిన ఘనత కాకా వెంకటస్వామి కుటుంబానికి దక్కుతుందని వివరించారు.కాకా కుటుంబం అధికారంలో లేకున్నా, రైతులు ఎరువుల కోసం పడుతున్న ఇబ్బందులను తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి 6వేల కోట్లతో ఎరువుల కర్మాగారాన్ని పునఃప్రారంభింపజేశారని గుర్తు చేశారు.మహా నేత కాకా వెంకటస్వామి ని స్ఫూర్తిగా తీసుకొని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీకి ముందుకు వస్తున్న వంశీని భారీ మెజార్టీ తో గెలిపించి, పెద్దపల్లి పార్లమెంట్ ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు అన్నారు. సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ యంఎల్ ఏఐకేఎంఎస్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సైదులు జిల్లా నాయకులు కాకి మోహన్ రెడ్డిలు మాట్లాడుతూ మోతె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఎస్సారెస్పీ నీటిని చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని. కుంటలు చెరువులు నింపాలన ఎండిపోయిన ప్రతి ఎకరం పొలానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని. ఈ యాసంగి సీజన్లోనే రైతు పండించిన పంటకు కింటాకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని రైతు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు రద్దు చేయాలని. ఎస్ ఆర్ ఎస్ పి కాలువల మీద లస్కర్లను నియమించాలని ఉపాధి హామీ కూలీలకు రోజుకు రెండు వందల రూపాయల ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు కొమ్ము వెంకన్న, ఏఐకేఎంఎస్ నాయకులు ఎర్రబోయిన లింగన్న, పొడపంగి ముత్తన్న, షేక్ అబ్బాస్ అలీ, ఎర్రబోయిన వెంకన్న పోయిన లింగయ్య, శివరాత్రి ఇద్దయ్య, గూగులోతు బాలాజీ, బాలగాని లింగన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాల అమలులో అధికారులు అలసత్వం వహించరాదు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్‌జిల్లా ప్రతినిధి

ఆరోగ్య కార్యక్రమాల అమలులో అధికారులు, సిబ్బంది అలసత్వం వహించరాదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ అన్నారు. జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ సోమవారం ఐ.డి.ఓ.సిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిప్యూటీ డిఎం హెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్స్‌తో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించడం జరిగింది. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో జరగాలని, సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరగాలని, సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించాలని, వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని, అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్, క్యాన్సర్ వ్యాధులు నిర్ధారణ 30 సంవత్సరములు పైబడిన వారందరినీ పరీక్షించాలని, కుష్టు నిర్మూలన కార్యక్రమంలో చేపడుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే కార్యక్రమం విజయవంతం చేయాలని, రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని, టెలి మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని, రానున్న వేసవి కాలంలో ఓ ఆర్ ఎస్ కార్నర్లను ఏర్పాటు చేయాలని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేసి, మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఎం హెచ్ వో లు, డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 19-03-2024

పెండింగ్ బకాయిలను వెంటనే ఇప్పించాలి

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. జిల్లాలో నెలల తరబడి వేతనాలు ఉన్నాయని అధికారులు వెంటనే జోక్యం వెంటనే స్పందించి ఇప్పియ్యాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా డిపిఓకు వినతి పత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందించారు. అనంతరం దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలలో సుమారు 50 వేల కార్మికులు పీఎఫ్ ఈఎస్ఐ చట్టాలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. గత సమ్మె సందర్భంగా కెసిఆర్ ప్రభుత్వం మొండిగా వ్యవహరించి గత్యంతరం లేని పరిస్థితిలో చర్చలకు పిలిచి కొన్ని సమస్యలు పరిష్కరిస్తామని మాట ఇచ్చి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోజు సమ్మెకు మద్దతు ఇచ్చిందని, నేటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించే ఆలోచనతో ఉన్న మీ ప్రభుత్వం మా సఫాయి కార్మికుల సమస్యలను, పరిష్కరించి అండగా ఉంటారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. స్వచ్ఛ్ తెలంగాణలో అగ్ర భాగములో ఉండి పారిశుద్ధ పనులు నిర్వహిస్తూ ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతున్న మా సమస్యల్ని సాహృదయంతో అర్థం చేసుకొని వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే మాదిరే మా వేతనాలు కూడా ఇవ్వాలని, కారొబార్, బిల్ కలెక్టర్ లకు ప్రమోషన్ ఇవ్వాలని, మరణించిన కార్మికులకు దహన సంస్కారాలకు 20వేలు, నష్టపరిహారం 10 లక్షలు ప్రభుత్వమే ఇచ్చేటట్లు చూడాలని ఆయన కోరారు. అధికారుల వేధింపు ఆపాలని, వారాంతపు, పండుగ సెలవులు ఇవ్వాలని, దళిత నిరుపేదలయిన పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఇచ్చికార్మికులకు ఉన్న బకాయిలను వెంటనే ఇప్పించే విధంగా మీరు కృషి చేయాలని దాసు కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా ఈనెల అధ్యక్ష కార్యదర్శులు కాజా మొయినద్దీన్, జేపీ గంగాధర్, భానుచందర్, దాల్మల్కి పోశెట్టి సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

కురుమ కులస్తులు బిసి బి వర్గానికి వస్తారని, గొల్ల కులస్తులు బిసి డి వర్గానికి వస్తారని,రాష్ట్ర ప్రభుత్వం కురుమ గొల్ల కార్పొరేషన్ కాకుండా గొర్రెలే జీవన వృత్తిగా ఉన్నటువంటి కురుమ కులస్తులకు గొర్రెల పైన పూర్తి హక్కు కలిగేలా కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిందిగా కురుమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కురుమ కులస్తులకు గత ప్రభుత్వం గొర్రెల పథకం పేరుతో ఆర్థికంగా వెనుకబడిన కురుమల నుండి డిడి ల రూపంలో 43,755 రూపాయలు తీసుకొని,కొంతమందికి గొర్రెలు ఇచ్చి, మిగిలిన వారి డబ్బులు ప్రభుత్వం దగ్గర జమ చేసుకొని,గత రెండు సంవత్సరాలు నుండి గొర్రెలు ఇవ్వకుండా, డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. దీంతో జిల్లా వ్యాప్తంగా కురుమలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఇట్టి విషయాలపై చొరవ తీసుకుని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యెగ్గె మల్లేశం, ఆలేరు శాసనసభ్యులు, కుల బాంధవుడు బీర్ల ఐలన్న ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలు పరిష్కరిస్తూ,అదేవిధంగా నగదు బదిలీ పథకంతో కురుమలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగొండ మధు, ఉపాధ్యక్షుడు కోరే రంజిత్, ప్రచార కార్యదర్శి పెద్దల సత్యనారాయణ, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ చిర్రం రమేష్, గంగారం గ్రామ ఉపసర్పంచ్ దుర్కి నరేష్ ,మండల నాయకులు దుర్కి రామన్న, సొడ కొమురయ్య, దుర్కి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

మండలంలోని చిర్రకుంట గ్రామం వద్ద సోమవారం గూడ్స్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టణ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, జిల్లా కేంద్రాల్లోని ఎన్టీఆర్ నగర్ చెందిన వారణాసి లక్ష్మణ్(23) గూడ్స్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పోలీసుల తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని, వాహనంలో 3.5క్వింటాల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకుని, ఈ మేరకు లక్ష్మణ్ పై కేసు నమోదు చేసి,లక్ష్మణ్ ను, వాహనాన్ని అదుపులోకి తీసుకొని, తదుపరి చర్యల నిమిత్తం పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు.లక్ష్మణ్ మండలంలోని చిర్రకుంట, శంకర్ పల్లి, మామిడి గట్టు పరిసర ప్రాంతాల్లోని ప్రజల నుండి ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు

పాల్గొన్న సిడిపిఓ నిర్మల జ్యోతి

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం అయ్యన్నపాలెం అంగన్వాడి కేంద్రం లో పోషన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి పాల్గొని గర్భిణీ స్త్రీలకు గాజులు, చీర, జాకెట్టు, పండ్లు, సారే పెట్టి శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు తమ కడుపులో పెరుగుతున్న పిల్లలు శారీరకంగా దృఢంగా పెరిగేందుకు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మనకు అందుబాటులో ఉన్న తాజా ఆకుకూరలు, కూరగాయలు, కోడిగుడ్లు, స్థానికంగా దొరికే పండ్లను తరుచుగా తినడం ద్వారా గర్భిణీ స్త్రీలతోపాటు కడుపులో పెరిగే పిల్లలు కూడా దృఢంగా ఉంటారన్నారు. ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాల్లో అందించే భోజనాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అలాగే క్రమం తప్పకుండా వైద్యుల సలహాలు సూచనలు పాటించి సాధారణ ప్రసవం అయ్యేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే పుట్టిన పిల్లలకు తప్పనిసరిగా ముర్రుపాలు తాపించడం ద్వారా పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దీంతో పిల్లలు ఆరోగ్యవంతులుగా పెరుగుతారన్నారు. అనంతరం అందరు కలిసి పౌష్టిక ఆహారంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడి టీచర్లు వినోద, అరుణ, విజయలక్ష్మి, సుజాత, ఆయా లక్ష్మీదేవి, తల్లులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ దృశ్య ప్లెక్సీలు తొలగింపు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో పలు గ్రామాలలో ప్లెక్సీలు గోడల పై వాల్ రైటింగ్ లోను తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్ ఉల్లంఘించొద్దని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

ఖానాపూర్ సదస్సుకు పెద్ద ఎత్తున తరలిరండి

టిజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

ఖానాపూర్ లో మార్చి 24న కాళేశ్వరం పై కాగ్ అందించిన నివేదిక నిర్వహించూ సదస్సుకు జిల్లా నుండి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని తెలంగాణ జన సమితి(టిజేఎస్)రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, భవిష్యత్ కార్యచరణ పై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లాలోని కాసీపేట మండలం దుబ్బగూడం ఆర్ అండ్ ఆర్ కాలనీ ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి బి బాబన్న, జిల్లా అధ్యక్షుడు రామ్ చందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సిరాజ్, రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ పాముల వెంకట సాయి, నాయకులు ధర్మ, అచ్యుత్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించిన అధికారులు

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మదన్ మోహన్

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో ఎస్ఎస్ సి (10వ తరగతి) పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.. చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎస్టీ జోసెఫ్ పాఠశాలలో, అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సీ పాఠశాలలో నిర్వహించిన పరీక్షలకు విద్యార్థులు పరీక్షా సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకొన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లే విద్యార్థులను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. చంద్రుగొండలో 286 మంది విద్యార్థులకు గాను 282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. నలుగురు విద్యార్థులు గైర్వాజరయ్యారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో 249 విద్యార్థులకు గాను 248 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు ఒక విద్యార్థి గైర్వాజరయ్యాడు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీ య ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సైలు మాచినేని రవి, చంద్రశేఖర రావు, 144 సెక్షన్ అమలు చేశారు. పరీక్షా కేంద్రానికి రెండు వందల మీటర్ల లోపు అన్ని షాపులను వ్యాపార సముదాయాలను మూయించి వేశారు. సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మదన్ మోహన్, చంద్రుగొండ లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. అలాగే పరీక్ష కేంద్రాలను చంద్రుగొండ తహశీల్దార్ బి సంధ్యారాణి తనిఖీ చేశారు. ఈమె వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే అక్బర్ బాబా పాల్గొన్నారు.

దుర్గారావు వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ అనగానే పెద్ద దుర్గారావు మొదటి వర్ధంతి వారి నివాసంలో జరిగింది. అనగానే పెద్ద దుర్గారావుకు సిపిఎం పార్టీ నాగులవంచ గ్రామ శాఖ తరపున విప్లవ జోహార్లు అర్పిస్తూ సిపిఎం పార్టీ చింతకాని మండల కమిటీ సభ్యులు తోటకూరి వెంకట నరసయ్య, పార్టీ గ్రామ సెక్రెటరీ ఆలస్యం రవి పాల్గొని కామ్రేడ్ అనగానే పెద్ద దుర్గారావు చిత్రపటానికి నివాళులర్పించారు.

10 వ తరగతి పరీక్షలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలములో సోమవారం నుండి 10 వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు 6 పరీక్షకేంద్రాలలో, విద్యార్థులు వ్రాస్తున్నారని, మాక్లూర్ మండల ఇంచార్జ్ రాజగంగారెడ్డి తెలిపారు.మండలములో మొత్తం 630 మంది విద్యార్థులు యుండగా,కల్లడి పరీక్షకేంద్రములో 68, శ్రీ చంద్రటెక్నో పాఠశాల పరీక్ష కేంద్రములో 133 విద్యార్థులు. మానిక్ బండార్ సెంటర్లో 139. మాక్లూర్ గోవర్నమెంట్ జూనియర్ కళాశాల సెంటర్ నందు 151 విద్యార్థులు.గుత్ప సెంటర్ నందు 55,, మదన్ పల్లి సెంటర్ నందు 84 విద్యార్థులు. పరీక్షలు వ్రాస్తున్నారని ఆయన తెలిపారు.మండలపరిదిలో సోమవారం జరిగిన పరీక్షల్లో 630 మంది విద్యార్థులు గాను ఒకరు కల్లడి పరీక్షకేంద్రానికి హాజరుకాలేదని,629 మంది విద్యారులు హాజరయ్యారని, ఇంచార్జ్ ఎం ఈ ఓ రాజగంగారెడ్డి తెలిపారు.

కౌంటింగ్ సెంటర్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కేంద్రమైన సీఎంసీ కళాశాలలో కొనసాగుతున్న ఏర్పాట్లను, చేపడుతున్న పనులను సోమవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరిశీలించారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నిజా మాబాద్ అర్బన్, రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో పోల్ అయ్యే ఓట్లను సీ.ఎం.సీలోనే లెక్కించనున్న నేపథ్యంలో పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓట్ల లెక్కింపు పాటు, నిజామాబాద్ అర్బన్, రూరల్ సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లను కూడా సీ.ఎం.సీలోనే చేపట్టనున్న సందర్భంగా సంబంధిత గదులను కలెక్టర్ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లు, వసతులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. భద్రతాపరమైన అంశాలను నిశితంగా పరిశీలిస్తూ, అవసరమైన మార్పులు, చేర్పులు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, తాగునీరు, విద్యుత్, ఫైర్ అలారమ్స్ ఇతర అన్ని ఏర్పాట్లను చక్కబెట్టాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాల్ తో పాటు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించాలని, ఎక్కడ కూడా చెత్తాచెదారం ఉండకూడదని అన్నారు. మరమ్మతు పనులను వేగవంతంగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరందు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి, మెప్మా పీ.డీ రాజేందర్, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, ఏ.డీ.ఈ రాజశేఖర్, కార్మిక శాఖ అధికారి యోహాన్, ఈ.డీ.ఎం కార్తీక్ తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 19-03-2024

ఛాంపియన్షిప్ ట్రోఫీలను స్పోర్ట్స్ కౌన్సిల్ కు అందజేత

విజేతలను ప్రశంసించిన ఎస్ ఈ ఆపరేషన్ రవీందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాదు జిల్లా కేంద్రంలో జరిగిన విద్యుత్ ఉద్యోగుల అథ్లెటిక్స్, టగ్ ఆఫ్ వార్, ఫుట్ బాల్ టోర్నమెంట్లో మన ఉమ్మడి నిజామాబాదు జిల్లా అథ్లెటిక్స్, టగ్ ఆఫ్ వార్ పోటీలో మొదటి స్థానం సాధించింది. ఆయా ట్రోఫిలను ప్రెసిడెంట్ స్పోర్ట్స్ కౌన్సిల్ కు అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎస్ ఈ ఆపరేషన్ ఆర్. రవీందర్ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్. రాజశేఖర్ ఎస్ ఏ ఓ, తోట రాజశేఖర్ ఏ డి ఈ, చెంద్రశేఖర్ ఏ డి ఈ, ఆశీలి గోపి స్పోర్ట్స్ జనరల్ సెక్రటరీ, ఉత్తమ్ సింగ్ కోశాధికారి, దినేష్ గేమ్స్ సెక్రటరీ, సురేష్ జే ఏ ఓ ఎల్. సునీత, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మొదటిరోజు పది పరీక్షలు ప్రశాంతం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో మూడు పరీక్షా కేంద్రాల్లో సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల్లో మొదటిరోజు ప్రథమ భాష తెలుగు-1 ప్రశాంతంగా కొనసాగాయి. ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభం కానుండగా విద్యార్థులు 9గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఉత్సాహంతో విద్యార్థులు తాము ఈ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రలో ఏర్పాటు చేసిన రెండు పరీక్షా కేంద్రాలతో పాటు జాన్కం పేట్ గ్రామంలో గల ఒక పరీక్ష కేంద్రంలో 379 మంది విద్యార్థులకు గాను 379మంది విద్యార్థులు హాజరయ్యారు అయ్యారని ఎంఈఓ రామారావు తెలిపారు.పరీక్షా కేంద్రాలు గల గ్రామాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144సెక్షన్ అమలు చేసి పరిసరాల్లోకి ఎవరిని అనుతించలేదు.

ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు

కోడ్ అమలులో ఉన్నందున అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించరాదు

జూన్ 6 వరకు అమలులో ఎన్నికల ప్రవర్తన నియమావళి

ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు డిచ్ పల్లి లోని సీఎంసిలోనే

కోడ్ ఉల్లంగించిన వారిపై 1950 నెంబర్ కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు

విలేకరుల సమావేశంలో కలెక్టర్, సీ.పీ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో కలెక్టర్, సీ.పీలు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని, జూన్ 6 వరకు ఇది అమలులో ఉంటుందని తెలిపారు. నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సీఎంసీ కళాశాలలో కొనసాగుతుందని కలెక్టర్ వివరించారు. 2019 పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ కూడా సీఎంసీ లోనే చేపట్టినప్పటికీ కేవలం నిజామాబాద్ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలైన ఓట్లను మాత్రమే ఇక్కడ లెక్కించారని, పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని జగిత్యాల, కోరుట్ల శాసనసభ నియోజకవర్గాల ఓట్లను జగిత్యాలలో లెక్కించడం జరిగిందని గుర్తు చేశారు. ఈసారి మాత్రం నిజామాబాద్ లోక్ సభ స్థానం పరిధిలోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలైన ఓట్లన్నీ ఒకేచోట సీఎంసీ లోనే కౌంటింగ్ జరుపుతామని, ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్ సహా జిల్లా పరిధిలో మొత్తం ఆరు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినందున అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. ముందస్తుగా అనుమతి తీసుకున్న మీదటే సభలు, సమావేశాలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సీ.సీ, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని, నోడల్ అధికారులను నియమించామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాలను అనుసరిస్తూ కేసులు నమోదు చేస్తామని అన్నారు. కోడ్ ఉల్లంఘన గురించి ప్రజలు నేరుగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని, అలాగే సీ-విజిల్ యాప్ ను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిందన్నారు. ఈ యాప్ ద్వారా కోడ్ ఉల్లంఘన అంశాలు లైవ్ ఫోటోలు, వీడియోలు తీసి ఈ.సీ దృష్టికి తేవచ్చని సూచించారు. ఎన్నికల నియమావళి అమలు తీరు పర్యవేక్షణకై జిల్లా స్థాయిలో ఇంటెలిజెన్స్ కమిటీని నెలకొల్పామని తెలిపారు. 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యంగ ఓటర్లు ఇంటి నుంచి ఓటు వేసే వెసులుబాటు ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజులలోపు, అంటే ఏప్రిల్ 22 వ తేదీ లోపు 12-డి ఫారం భర్తీ చేసి బీ.ఎల్.ఒలకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ముందస్తుగానే వారికి బీఎల్ఓ ల ద్వారా 12 - డీ ఫారంలు అందజేయబడతాయని తెలిపారు. ఎన్నికల విధుల్లో సుమారు 8 వేల మంది వరకు సిబ్బంది పాల్గొంటారని అన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.

పోలీసు బలగాలతో పాటు ప్రత్యేక నిఘా ఉంటుంది : సిపి కల్మేశ్వర్

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ., సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలతో పాటు, ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. పరిస్థితులను బట్టి పోలింగ్ నాటికి వీటి సంఖ్య మారే అవకాశాలు ఉంటాయన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు జిల్లాలో మొత్తం 18 చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వీటిలో అంతర్రాష్ట్ర సరిహద్దులలో నాలుగు ఉమ్మడి తనిఖీ కేంద్రాలు ఉండగా, జిల్లాల సరిహద్దు ప్రాంతాలలో ఆరు చెక్ పోస్టులు, జిల్లాలోనే స్థానికంగా వివిధ ప్రాంతాలలో మరో ఎనిమిది తనిఖీ కేంద్రాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు తగిన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆ కమిటీకి తగిన ఆధారాలు సమర్పించినట్లయితే గ్రీవెన్స్ కమిటీ వాటిని పరిశీలించి నగదు విడుదల చేస్తుందని తెలిపారు. తనిఖీ బృందాలకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ ఐ.ఏ.ఎస్ కిరణ్మయి, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య రెడ్డి, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అంబేద్కర్ దివస్ కార్యక్రమాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మోపాల్ మండలం లో జిల్లా పరిషత్ హై స్కూల్ మంచిప్ప, జిల్లా పరిషత్ హై స్కూల్ మోపాల్, కేజీబీవీ పాఠశాలలో అంబేద్కర్ సేవదివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు బద్రినాథ్ అంబేద్కర్ రాజ్యాంగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పరళి కృష్ణ, జిల్లా బాద్యులు అంబటి నర్సయ్య, మోపాల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరవు, ఏబీవీపీ నరేష్, శోభ, గంగయ్య, శ్యామలత, శ్రీనివాస్, వాణి, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీనియర్ నేషనల్ కబడ్డీ ఛాంపియన్షిప్‌కు సుశాంక్

రాష్ట్ర జట్టు నాయకత్వ పగ్గాలు ఆయనకే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాలోని పాలెం గ్రామానికి చెందిన కుంట సుశాంక్ ఎంపికయ్యాడని, జాతీయ స్థాయిలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టుకు నాయకత్వపు బాధ్యతలను సుశాంక్ కె అప్పగించారని నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ సుషంక్ కు జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించే తెలంగాణ రాష్ట్ర జట్టుకు నాయకత్వ బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్ కు జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. సుశంక్ ఇటీవల నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి శిక్షణ శిబిరానికి ఎంపికయ్యాడన్నారు. శిక్షణా శిబిరం అనంతరం రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్ రాష్ట్ర జట్టును వెల్లడించారు. జాతీయ స్థాయి పోటీలు మహారాష్ట్ర రాష్ట్రం అహ్మద్ నగర్ లో ఈనెల 21 నుంచి 24 వరకు జరగనున్నాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కబడ్డీ జట్టుకు కెప్టెన్ గా నియామకం పట్ల జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి లింగయ్య, సంఘం ప్రతినిధులు సురేందర్, సాయగౌడ్, సుబ్బారావు, గంగాధర్, రాజ్ కుమార్, డి వై ఎస్ ఓ కబడ్డీ కోచ్ ప్రశాంత్, సీనియర్ క్రీడాకారులు సుశాంక్ జాతీయస్థాయికి ఎంపిక కావడమే కాకుండా రాష్ట్ర జట్టుకు నాయకత్వం వహించే బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ బోర్లం నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ మాజీ వార్డ్ సభ్యురాలు మద్ది రుక్మవ్వ మొగులయ్య కూతురు పెళ్లి వేడుకలు కారక్ వాడి గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వాదువరులకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన బాన్స్ వాడ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు , మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, బోర్లం బి ఆర్ ఎస్ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పెట్లోళ్ల పర్వా రెడ్డి, మన్నె చిన్న సాయిలు, గ్రామ పెద్దలుగాదె రమేష్ ,డాక్టర్ సాయిలు, మద్ది గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

ఏ .ఎస్. ఆర్. ఫౌండేషన్ చైర్మన్‌గా మొహరిల్ శ్రీనివాస్ రావు ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఏఎస్ఆర్ చైర్మన్ గా ప్రముఖ వ్యాపారవేత, కాంగ్రెస్ నేత, మొహరీల్ శ్రీనివాస్ రావును ఎన్నుకున్నట్లు ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్షరం,ఆరోగ్యం,అభివృద్ధి అనే నినాదంతో ఏర్పడిన ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా మున్ముందు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, సభ్యులందరు క్రీయాశీలంగా పని చేయాలని అన్నారు.అనంతరం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్జిల్లాఅధ్యక్షులు-బంగారు రవిప్రధాన కార్యదర్శి-వాగ్మరే బాలుకోశాధికారి-కల్లూరి రాజారాంఉపాధ్యక్షులు-రోటే సాయిలు,కోడం రాజు జాయింట్ సెక్రటరీ-టేకుర్లా విజయ్, వస్సిఆర్గనైజింగ్ సెక్రటరీ-బొప్పని శ్రీనివాస్, సంగు గోవర్ధన్,సోషల్ మీడియా కార్యదర్శి-సంగు బాలక్రిష్ణ,మహిళ కార్యదర్శి-మేరీ కుమారి, సలదారులు-అశోక్,పవన్, అజ్మత్సభ్యులు- దర్శనం పర్వయ్య,రేని రాములు,బండి విజయ్ లను చైర్మన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఏ ఎస్ ఆర్ వ్యవస్థాపకులు అయ్యల సంతోష్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

పోతంగల్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నూతన కార్యవర్గం ఎంపిక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్ వాడ నియోజకవర్గం పోతంగల్ మండలం తిరుమలాపూర్ గ్రామములో బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కమలాకర్ రెడ్డి ,మండలసమన్వయ కమిటీ సభ్యులు 1.గంధపు పవన్ కుమార్ 2,ప్రసాద్ రావు (బాబీ) 3, హన్మంత్ రావు , 4, మనస్సుర్,5 వాజీథ్,6.,రామిరెడ్డి ల ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు కాలే లాలయ్య ,ఉపాధ్యక్షులు హౌగిరావు,నర్సింహ జనరల్ సెక్రటరీ జైరాం,సోషల్ మీడియా సభ్యులు జి. నాగయ్యా ,శంకర్ పటేల్ ,సహాయ కార్యదర్శి, క్యాషియర్ షేక్ హబీబ్ ,బూత్ కన్వీనర్ లింగయ్య ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో,యాదగార్పూర్ ఎంపీటీసీ విట్టల్ , డీసీసీ డెలిగేట్ హన్మంత్ ,,మాజీ ఎంపీటీసీ తరుణ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

పోతంగల్ మండలం కోడిచెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్ వాడ నియోజకవర్గం పోతంగల్ మండలం కొడిచర్ల గ్రామములో బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి ,మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కమ ఉన్లాకర్ రెడ్డి ,మండలసమన్వయ కమిటీ సభ్యులు 1.గంధం పవన్ కుమార్ 2,ప్రసాద్ రావు (బాబీ) 3, హన్మంత్ రావు , 4, మనస్సుర్,5 వాజీథ్,6.,రామిరెడ్డి లా ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు చిగుటి గణేష్, ఉపాధ్యక్షులు పున్నె చిన్నయ్య, బీర్ల నగేష్, బాబు, జనరల్ సెక్రెటరీ కొప్పుల గంగారం, జాయింట్ సెక్రెటరీ కొప్పుల సాయిలు, బేకరీ రమేష్, క్యాషియర్ హనుమంతరావు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో,యాదగార్పూర్ ఎంపీటీసీ విట్టల్ , డీసీసీ డెలిగేట్ హన్మంత్ ,,మాజీ ఎంపీటీసీ తరుణ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 19-03-2024

మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలి

ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్

అధికారులకే పరిమితమైన సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

మండలంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలుపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం వచ్చామా వెళ్ళామా అన్నట్లుగా సోమవారం కొనసాగింది. ఈ సమావేశం కేవలం అధికారులకే పరిమితమైంది. మండల ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మి నర్సయ్య యాదవ్ అధ్యక్షతన కొనసాగిన ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ... వేసవిలో మండల పరిధిలోని గ్రామాల్లో ఎక్కడ ఇంచార్జి అధికారులు ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు వారి వెంట తెచ్చిన సమాచారాన్ని చదివి వినిపించారు. సర్పంచ్ లేకపోవడంతో ప్రజలు సమస్యలను ఎవరికి చెప్పాలో కూడా తెలియని పరిస్థితి ఉందని అందువలన అధికారులు ముందస్తుగా దృష్టి పెట్టుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ సందీప్ కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్లు, ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామాల ఎంపీటీసీలు,అధికారులు అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పోతంగల్ మండలం హంగర్‌గా గ్రామ కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎంపిక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్ వాడ నియోజకవర్గం పోతంగల్ మండలం హంగర్గ గ్రామములో బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి ,మాజీ ఎమ్మెల్యే ,ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కమ ఉన్లాకర్ రెడ్డి ,మండలసమన్వయ కమిటీ సభ్యులు 1.గంధం పవన్ కుమార్ 2,ప్రసాద్ రావు (బాబీ) 3, హన్మంత్ రావు , 4, మనస్సుర్,5 వాజీథ్, 6.,రామిరెడ్డి లఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు జి. సుభాష్, ఉపాధ్యక్షులు పంజా సాయిలు, షేక్ సత్తార్, జాయింట్ సెక్రెటరీ సందుల గంగాధర్, క్యాషియర్ మహమ్మద్ అజారుద్దీన్, సలహాదారులు జి. పోశెట్టి, మస్నాజీ, ఆర్. లాలయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో డీసీసీ డెలిగేట్ హన్మంత్ ,మాజీ ఎంపీటీసీ తరుణ్,ఎంపీటీసీ వీరేశం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

మల్ రెడ్డి రామ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ చారి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి రామ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా గండి చెరువు మాజీ సర్పంచ్ జక్కా సంజీవరెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సిహెచ్.భాస్కర్ చారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మల్ రెడ్డి రామ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సిహెచ్.భాస్కర్ చారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మల్ రెడ్డి రాంరెడ్డి ఎంతగానో కృషి చేశారన్నారు. నేడు ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హయత్ నగర్ మండలం ఎంపీపీగా సేవలందిస్తున్న తరుణంలో దేశంలోనే ఆదర్శ మండలం గా తీర్చిదిద్దే క్రమంలో మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీల కు గాను 22 గ్రామ పంచాయతీలకు నిర్మల్ పురస్కార్ అవార్డు తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధికి పాటుపడిన ఘనత మల్ రెడ్డి రామ్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి ఆయన వన్నె తీసుకువస్తారనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వంగేటి గోపాల్ రెడ్డి, పూజారి కొండల్ గౌడ్, పూజారి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బోర్లంలో దుర్గామాత గుడి సత్రం నిర్మాణ పనులను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం దుర్గమ్మ కాలనీ లో 5లక్షల రూ ముంజూరు చేసిన బాన్స్ వాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి దుర్గామాత దేవాలయం వద్ద జరుగుతున్న గుడి సత్రం నిర్మాణ పనులను పరిశీలించిన బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు పెట్లోళ్ల పర్వం రెడ్డి, సయ్యద్ జలీల్, మన్నె చిన్న సాయిలు, చిట్టెం పల్లి క్రిష్ణ ,సుధాకర్ రెడ్డి ,వడ్ల మోహన్, హర్జా నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు మొదటి రోజున ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెలుగు పరీక్షను మండల పరిధిలోని అర్వపల్లిలో రెండు సెంటర్లలో నిర్వహించారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 339 మంది ఉన్నారు. జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 170 మంది విద్యార్థులకు గాను 169 పరీక్షకు హాజరయ్యారు కేజీబీవీలో 150 మంది విద్యార్థులకు గాను 149 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇద్దరు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. సీసీలు అధికారులు వెంకట్,భాస్కర్, సైదులు ఉన్నారు.

బాన్సువాడ నూతన ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన రమేష్ రాథోడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ నూతన అధికారిగా రమేష్ రాథోడ్ సోమవారం తన కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కృషి చేస్తానని ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సమస్యల్ని త్వరితగతన పరిష్కరిస్తామన్నారు. బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రం పరిధిలోని అధికారులు నాయకులు ప్రజాప్రతినిధుల సహకారంతో ఉద్యోగ బాధ్యతకు సంపూర్ణ స్థాయిలో న్యాయం చేకూరుస్తానని భరోసా కల్పిం చారు. ఆర్డీవో కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం అధికారులు స్వాగతం పలికారు.

పుట్టెడు దుఃఖంలో పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థినీ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల కేంద్రానికి చెందిన స్రవంతి పుట్టెడు దుఃఖంలో కూడా సోమవారం జరిగిన పదవ తరగతి తెలుగు పరీక్షకు హాజరైంది. నసురు ల్లాబాద్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న దండు శ్రీనివాస్ సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం 10వ తరగతి పరీక్ష రాయాల్సి ఉన్న స్రవంతి తండ్రి మృతి చెందిన దుఃఖంలోనే పరీక్షకు హాజరైంది. ఇలాంటి దుస్థితి మరి ఎవరికి రాకూడదని పలువురు వాపోయారు.

పరిమితికి మించి డబ్బులు తరలిస్తే కఠిన చర్యలు

బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు పరిమితికించే డబ్బులు ఉన్నట్లయితే వాటికి సంబంధించిన ధ్రువపత్రాలు వెంట ఉంచుకోవాలని బాన్సువాడ నూతన ఆర్డీవో రమేష్ రాథోడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలన్నారు. లేనియెడల శాఖ పరమ చర్యలు తప్పవని హెచ్చరించారు.

టిపిసిసి ఇంచార్జ్ దీపాదాస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ మహానగరంలోని గాంధీభవన్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మునిశిని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు. గాంధీభవన్ కి వెళ్లిన వారిలో గిరిజన విభాగం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, గాదే సత్యం, సాయిలు తో పాటు తదితరులున్నారు.

బిజెపి మండల కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షురాలు కుమారి అరుణాతర

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలో బిజెపి పోతంగల్ మండల కార్యాలయాన్ని కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు, జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కుమారి అరుణతార చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అందరు కలిసికట్టుగా శ్రమించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో బిజెపి జెండా ఎగురవేసేందుకు అందరూ కలిసి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ కో కన్వీనర్ కాపు గండ్ల శ్రీనివాస్ తో పాటు వివిధ మండలాల బిజెపి అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు, పాల్గొన్నారు.

కవిత రూ.100 కోట్లిచ్చారు

(మొదటి పేజీ తరువాయి)..

ఈ కేసులో ఇంకా తదుపరి విచారణ కొనసాగుతోందని ప్రకటనలో స్పష్టం చేసింది.

నేడు సుప్రీంకోర్టుకు కవిత పిటిషన్

ఈడీ అరెస్ట్ పై తాజాగా కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్ట్ తర్వాత తొలిసారి సుప్రీంకోర్టు ముందుకు గతంలో ఆమె దాఖలు చేసిన 105 పేజీలతో కూడిన రిట్ పిటిషన్ (క్రిమినల్) విచారణకు రానుంది. దర్యాప్తు సంస్థలు తనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా చూడాలంటూ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అలాగే ఈడీ ఆఫీసుకు మహిళలను విచారణకు పిలవవచ్చా? అనే అంశంపై గతేడాది మార్చిలో కవిత తరపు న్యాయవాది వందన సెఘల్ మొత్తం 105 పేజీల పిటిషన్ వేశారు. దాదాపు ఏడాది కాలంగా ఈ కేసు విచారణ వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా ఈ నెల 15న ఈ పిటిషన్‌ను జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్‌తో కూడిన బెంచ్ విచారించాయి. ఈ సందర్భంగా కవిత తరపు సీనియర్ అడ్వకేట్ విక్రమ్ చౌదరి వాదనలు వినిపిస్తూ గత ఆదేశాల ప్రకారం ఈనెల 13న నాన్ మిస్ లీనియస్ రోజు రావాల్సిన పిటిషన్, మిస్ లీనియస్ రోజైన 15వ తేదిన బెంచ్ ముందుకు వచ్చిందన్నారు. వచ్చేవారంలో నాన్ మిస్లీనియస్ రోజు ఈ పిటిషన్ విచారించాలన్న విక్రమ్ చౌదరి విజ్ఞప్తితో ధర్మాసనం మార్చి 19కి వాయిదా వేసింది. కాగా అదే రోజు మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కవిత నివాసంలో సోదాల పేరిట ప్రవేశించిన ఈడీ అధికారులు సాయంత్రానికి ఆమెను అరెస్ట్ చేసి ఢిల్లీ తరలించారు.

కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు : తన అరెస్ట్‌ను నిరసిస్తూ కవిత న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ఒకవైపు సుప్రీంకోర్టులో తన పిటిషన్ పెండింగ్‌లో ఉండడం, మూడు రోజుల్లో పిటిషన్ మరోసారి బెంచ్ ముందుకు రానున్న టైంలో తనను ఈడీ అక్రమంగా అరెస్ట్ చేసిందని సోమవారం ఉదయం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ మేరకు ఆమె తరపు న్యాయవాదులు కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 19-03-2024

పార్టీ విస్తరణకు ప్రతి కార్యకర్త విస్తృత స్థాయిలో పని చేయాలి

బీజేపీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

భారతీయ జనతా పార్టీ వర్ధన్నపేట మండలశాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి అధ్యక్షతన సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ విస్తరణకు ప్రతి కార్యకర్త విస్తృత స్థాయిలో పనిచేయాలని, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పార్టీలో జరుగుతున్న అనేక పరిణామాలకు అనుగుణంగా మండలంలో కూడా ప్రతి ఒక్కరూ సానుకూలంగా స్పందిస్తూ వివిధ పార్టీల నుండి బీజేపిలోకి రావడానికి సిద్ధంగా ఉన్న కార్యకర్తలను గుర్తించి, వారిని హృదయపూర్వకంగా స్వాగతించి, పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలో మరింత బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకుని రానున్న పార్లమెంటు ఎన్నికలలో మండల స్థాయిలో అత్యధిక ఓట్లను నరేంద్ర మోడీకి, భారతీయ జనతా పార్టీకి వేయించడంలో ప్రతి ఒక్కరూ క్రియాశీలకంగా సైనికుల వలే పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి కృష్ణమూర్తి, దోలి సతీష్, సీనియర్ నాయకులు నర్సింగరావు, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీపురు వెంకటస్వామి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నాంపల్లి యాకస్వామి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పోశాల సురేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు చెంగల సురేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్క సోమిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు న్యాలం సాయిలు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు గుగులోతు లక్పతి, మైస రాజు, కత్తి రాజు, శ్రీనివాస్, శంకర్, దూడయ్య, బాబు, నార్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలి

పెండింగ్ బకాయిలను వెంటనే ఇప్పించాలి

గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. జిల్లాలో నెలల తరబడి వేతనాలు ఉన్నాయని అధికారులు వెంటనే జోక్యం వెంటనే స్పందించి ఇప్పియ్యాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా డిపిఓ కు వినతి పత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందించారు. అనంతరం దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలలో సుమారు 50 వేల కార్మికులు పీఎఫ్ ఈఎస్ఐ చట్టాలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. గత సమ్మె సందర్భంగా కెసిఆర్ ప్రభుత్వం మొండిగా వ్యవహరించి గత్యంతరం లేని పరిస్థితిలో చర్చలకు పిలిచి కొన్ని సమస్యలు పరిష్కరిస్తామని మాట ఇచ్చి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోజు సమ్మెకు మద్దతు ఇచ్చిందని, నేటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించే ఆలోచనతో ఉన్న మీ ప్రభుత్వం మా సఫాయి కార్మికుల సమస్యలను, పరిష్కరించి అండగా ఉంటారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని, జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన అన్నారు. స్వచ్ఛ్ తెలంగాణలో అగ్ర భాగములో ఉండి పారిశుద్ధ పనులు నిర్వహిస్తూ ప్రభుత్వ ప్రతిష్టను పెంచుతున్న మా సమస్యల్ని సాహృదయంతో అర్థం చేసుకొని వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతినెల ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే మాదిరే మా వేతనాలు కూడా ఇవ్వాలని, కారొబార్, బిల్ కలెక్టర్ లకు ప్రమోషన్ ఇవ్వాలని, మరణించిన కార్మికులకు దహన సంస్కారాలకు 20వేలు, నష్టపరిహారం 10 లక్షలు ప్రభుత్వమే ఇచ్చేటట్లు చూడాలని ఆయన కోరారు. అధికారుల వేధింపు ఆపాలని, వారాంతపు, పండుగ సెలవులు ఇవ్వాలని, దళిత నిరుపేదలయిన పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత ఇచ్చి కార్మికులకు ఉన్న బకాయిలను వెంటనే ఇప్పించే విధంగా మీరు కృషి చేయాలని దాసు కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా ఈనెల అధ్యక్ష కార్యదర్శులు కాజా మొయినద్దీన్, జేపీ గంగాధర్, భానుచందర్, దాల్మల్కి పోశెట్టి సంతోష్, శ్రీనివాస్, సుధాకర్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో హిజ్రాల వీరంగం

రెండు గ్రూపులుగా విడిపోయి విచక్షణ రహితంగా దాడి చేసుకున్న హిజ్రాలు

సినిమాను తలపించిన హిజ్రాల ఘర్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో రెండు హిజ్రాల గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది.తుంగతుర్తిలో తిరుగుతూ ప్రతి దుకాణంలో యాచిస్తూ ఒక హిజ్రాల గుంపు జీవనం సాగిస్తున్నారు. కానీ హోలీ పండుగ సందర్భంగా మరొక హిజ్రాల గుంపు తుంగతుర్తికి వచ్చి యాచిస్తుండడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ వాగ్వాదం కాస్త ఘర్షణకు దారి తీసింది. దీంతో రెచ్చిపోయిన హిజ్రాలు వీరంగం సృష్టించారు. విచక్షణ రహితంగా ఒక గుంపు పై మరో గుంపు దాడి చేసుకున్నారు. ఈరోజు సోమవారం సంత కావడంతో మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు వారం సరిపడా సరుకులు, కూరగాయలకు తుంగతుర్తి కి వచ్చి తీసుకెళ్తారు. ఈ కిటకిటలాడుతున్న జనం మధ్య హిజ్రాల గుంపులు వీరంగం సృష్టించడంతో విస్తుపోయి తదేకంగా చూశారు. వారు చేసుకునే వాగ్వాదం, వారి చేష్టలు చూస్తూ ముక్కున వేలేసుకున్నారు. అనంతరం పోలీసు సిబ్బంది రెండు గుంపులను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి పోలీసులు వారిని మందలించి ఇరు వర్గాలకు సర్ది చెప్పారు. వారిని శాంత పరిచేందుకు పోలీసులకు తల ప్రాణం తోకకు వచ్చినంత పని అయింది. ఆ తర్వాత రెండు గుంపులు ఎవరి దారిన వాళ్లు వెళ్లిపోయారు. పబ్లిక్ ప్లేస్ లో ప్రజలకు శాంతి విఘాతం కలిగించే విధంగా చేసినందుకు తుంగతుర్తి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్‌ను పరిశీలించిన వైరా ఏసిపి రెహమాన్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు,మండల పరిధిలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను సోమవారం, వైరా ఏసిపి రెహమాన్,తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోత్ లక్ష్మణ్, ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, తో కలిసి సందర్శించారు.ఎన్నికల దృష్ట్యా 24గంటలు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని ఎస్సై మధుబాబుకు, సూచించారు, ఈ కార్యక్రమంలో, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, సువర్ణ బాబు, పోలీస్ సిబ్బంది తదితరున్నారు.

క్రీడాకారులకు ఉషా కిరణ్ పండ్ల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ గేమ్స్ కి ప్రిపేర్ అవుతున్న బాల బాలికలకు మార్నింగ్ వాకర్ ఉషకిరణ్ వివిధ రకాల పండ్లను పంపిణీ చేశారు.ఆమె మాట్లాడుతూ హయత్ నగర్ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రాక్టీస్ చేస్తున్న అథ్లెటిక్స్ క్రీడాకారులు మన తెలంగాణ లో జరిగే ప్రతి సంవత్సరం అథ్లెటిక్స్ లో ఐదు నుంచి ఎనిమిది మెడల్స్ వరకు సాధిస్తారన్నారు. అంతేకాకుండా జాతీయస్థాయిలో కూడా తమ ప్రతిభ ప్రదర్శించి ఎన్నో పథకాలు సాధించారని ఆమె గుర్తు చేశారు. భవిష్యత్తులోని విద్యార్థులు తమ ప్రతిభ తో చూపించి మరి న్ని మెడల్స్ తీసుకొచ్చి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్, క్రీడాకారులు, తదిరులు పాల్గొన్నారు

మొదలైన వరిపంట కోతలు... అకాల వర్షంతో రూ.200 తగ్గిన ధర...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రబీలో సాగు చేసిన వరి పంట కోతలను రైతులు సోమవారం ప్రారంభించారు. ఎడపల్లి మండలంలో సుమారు 12వేల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా అలీసాగర్ లిఫ్ట్ ద్వారా సాగునీరు పుష్కలంగా ఉండడంతో పాటు బోరు మోటర్లతో పొలాల్లో పంటలు ఆశాజనకంగా ఉన్నాయి.చెరువు కింద, బోరుబావులు వంటి నీటి వనరులు ఉన్న చోట పంట చేతికి వచ్చింది. జనవరి నెలలో నాట్లు వేసిన వరి పైరు ప్రస్తుతం కోత దశకు రావడంతో కోతలు ప్రారంభమయ్యాయి. ఎడపల్లి మండల కేంద్రంతో పాటు, అంబం గ్రామానికి చెందిన రైతులు నాయుడి పోతన్న, ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ తమ భూముల్లో సాగుచేసిన వరి పంట కోతకు రావడంతో మండలంలోనే మొదటగా కోత మిషన్‌తో పంటనూర్పిడి చేశారు.మూడు రోజుల క్రితం మండలంలో భారీగా కురిసిన అకాల వర్షానికి వరిపైరు నెలకొరిగిందని పంట దిగుబడి తగ్గ వచ్చునని రైతులు చెబుతున్నారు. అయితే గత మూడు రోజుల క్రితం పచ్చి ధాన్యానికి రూ.2200 ధర పలికిందని, అకాల వర్షం కురియడంతో దళారులు, వ్యాపారస్తులు రూ.200 తగ్గించి కొనుగోలు చేస్తున్నారని ఇది రైతులకు తీవ్ర నష్టాన్ని కలుగజేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వము నష్టపరిహారం చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సదాశివనగర్ మండలంలోని ఆయా గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, వరి పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. చేతికి వచ్చే దశలో వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి పంట వానల వల్ల వడ్లు రాలిపోయాయి అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడి పంట సాగు చేసుకున్న రైతులకు అకాల వర్షాలు ఒక శాపంగా మారాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు బాలరాజు సాయిలు పలువురిని ఓదార్చారు.

తొలిరోజు ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో నేడు ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఒక్క నిమిషం నిబంధన ఉండడంతో విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష సెంటర్లకు చేరుకొని నోటీస్ బోర్డులపై. తమ హాల్ టికెట్ నెంబర్ చూసుకొని తమకు కేటాయించిన గదులలోకి వెళ్లారు. ఈ వేరకు పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా అధికారులు సెట్టింగ్ కార్డులను ఏర్పాటు చేసి ప్రశాంతంగా నిర్వహించారు.

ఎండుతున్న పంటలకు సాగు నీరిచ్చి రైతన్నలను కాపాడాలి

ఎండిన పొలాలకు ఎకరాకు 25000నష్ట పరిహారం ఇవ్వాలి

మండల పార్టీ అధ్యక్షుడుతాటికొండ సీతయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ....గత ప్రభుత్వం లో పచ్చని పైరులతో అలరారిన పంటలు నేడు.. సాగునీరు లేక బోర్ల లో నీరు అడగంటి పోయి వరి పొలాలు ఎండుతున్న పరిస్థితి ని చూసి రైతన్న అప్పుల పాలవుతున్నారని.. రాష్ట్ర ప్రభత్వం సాగు నీరు అందించడం లో విఫలమయిందని అన్నారు,ఏప్రిల్ 10 వరకు సాగు నీరు ఇచ్చి ఎండుతున్న పంటలను కాపాడాలని.. ఎండిన పంటలకు ఎకరాకు 25వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీలు మారుతున్న నాయకులను చేర్చుకునే దాని మీద ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమం మీద లేదని అన్నారు,ఈ సమావేశం లో. జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్.. వైస్ ఎం పి పి శ్రీశైలం,మండల యూత్ అధ్యక్షులు పోగుల శ్రీకాంత్ రెడ్డి, గ్రంధాలయ మాజీ చైర్మన్ గోపగాని రమేష్, గోపగాని వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పార్టీ తుంగతుర్తి మండల కన్వీనర్‌గా - గుడిపాటి శ్రీహరి యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామ నివాసి గుడిపాటి శ్రీహరి భారతీయ జనతా పార్టీ తుంగతుర్తి మండల కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గుడిపాటి శ్రీహరి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నామీద ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ కోసం కష్టపడి , కట్టుబడి పని చేస్తానన్నారు. ఆయనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గుడిపాటి శ్రీహరి గతంలో మొదటగా వెలుగు పల్లి గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులుగా , గ్రామ శాఖ అధ్యక్షులుగా బిజెపి పార్టీకి పనిచేసిన అనుభవం ఉన్నందున నాకు మండల కన్వీనర్ గా బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీకి వినమ్రుడిగా ఉంటానని అన్నారు. ఈసందర్భంగా వెలుగు పల్లి గ్రామ బిజెపి కార్యకర్తలు అందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు .

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 19-03-2024

చెక్ పోస్ట్‌ల వద్ద పోలీస్ సిబ్బంది ప్రమాదంగా ఉండాలి

వైరా ఏసిపి రెహమాన్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, బోనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను సోమవారం, వైరా ఏసిపి రెహమాన్, తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గుగులోత్ లక్ష్మణ్, ఎంపీ ఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, తో కలిసి తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ, ఎన్నికల దృష్ట్యా 24గంటలు పటిష్ట నిఘా ఏర్పాటు చేపట్టి, విస్తృతస్థాయి తనిఖీలు నిర్వహించాలని నగదు మద్యం రవాణాను, నియంత్రించాలని పోలీస్ సిబ్బంది విధులు నిర్వహణ ఎన్ని వాహనాలు తనిఖీ చేశారని, అడిగి తెలుసుకున్నారు, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, వాహనాల తనిఖీకి సంబంధించిన రిజిస్టర్లు ఏర్పాటు చేయాలని,ఎస్సై మధుబాబుకు, సూచించారు. ఈ కార్యక్రమంలో, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, సువర్ణ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీని ఆశీర్వదించండి..

(మొదటి పేజీ తరువాయి)..

లేదు. వీరిద్దరి అవినీతిపై విచారణ చేపడదామనుకుంటే.. రెండు పార్టీలు రాత్రి పగలు మోదీని నిందించడమే పనిగా పెట్టుకుంటున్నాయి. మా పాలనలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. తెలం గాణ అభివృద్ధి కోసం రూ.6,400 కోట్లతో రామగుండం ఎరువులు ఫ్యాక్టరీని పునరుద్ధరించాం. జాతీయ రహదారులిచ్చాం. పసుపు ధరను క్వింటాల్‌కు రూ.6 వేల నుంచి రూ.30 వేలకు పెంచాం. ఇక్కడి గత ప్రభుత్వాలు నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిం చలేకపోయాయి. మేం మళ్లీ అధికారంలోకి రాగానే వచ్చే పదేళ్లలో తెలంగాణలో రైలు, రోడ్డు తదితర మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేస్తాం..' అని మోదీ హామీ ఇచ్చారు.

17 సీట్లు గెలిపించాలి: కిషన్‌రెడ్డి

కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రజలకు సుస్థిరమైన, నీతివంతమైన పరిపాలన అందిస్తున్నారని చెప్పారు. తొమ్మిదిన్నరేళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగమించిందని, మన రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్లు నిధులు ఇచ్చారని అన్నారు. పదేళ్లలో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని, ఆయన కూతురు కవిత లిక్కర్ దందా చేశారని, తెలంగాణ సమాజం తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. మోదీ తాను తెలుగు నేర్చుకోవడమే కాకుండా తెలుగు భాషను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. మోదీ ప్రసంగాలను తెలుగులో వినేలా ట్విట్టర్‌లో 'నమో ఇన్ తెలుగు' అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో 17కు 17 సీట్లు గెలిపించాలని కోరారు. ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అరవింద్, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పైడి రాకేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్తలకు స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఇటీవల కాలంలో భువనగిరి పట్టణ పరిధిలో కలిగిఉన్న నిషేధిత వక్ఫ్ బోర్డు భూములలో కొందరు వ్యక్తులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై టైమ్స్ ఆఫ్ వార్త ప్రచురిస్తున్న వరుస కథనాలపై ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ స్పందించింది. తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, సీఈఓ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ భువనగిరి మున్సిపల్ కమిషనర్ తో కలిసి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ఖితపూర్వకంగా కోరారని మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి టైమ్స్ ఆఫ్ వార్తతో సోమ వారం తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ టౌన్ పోలీస్ బలగాల సహాయం తీసుకుని వస్తే ఖచ్చితంగా వక్ఫ్ బోర్డు స్థలాలను పరిరక్షించడమే గాక, అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను కూల్చి వేసేందుకు వెనుకాడబోమని తెలిపారు. ఈ మేరకు ఒక వర్డ్ ఇన్‌స్పెక్టర్ టౌన్ పోలీస్‌స్టేషన్ అధికారులతో కలిసి కూల్చివేతల సందర్భంగా పోలీస్ సిబ్బందిని సమకూర్చాలని లిఖితపూర్వక అభ్యర్థనను అందజేసినట్లు సమాచారం. వక్ఫ్ బోర్డు స్థలంలో కొందరు నిర్మించ తలపెట్టిన గుడి నిర్మాణా పనులను ఆపేసినట్లు కమిషనర్ తెలిపారు. అంతేగాక హైదరాబాద్ సమీపంలోని భువనగిరి మునిసిపల్ ప్రధాన రహదారిలో100 ఫీట్ల మున్సిపల్ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టితే వాటిని నిర్దాక్షణియంగా కూల్చివేయడమే గాక వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేగాక ప్రధాన రహదారుల్లో కలిగిఉన్న వ్యాపారస్తులు చెత్త వేస్త కఠిన చర్యలు చేపట్టడమే గాక ఫైన్ వేయడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన వివరించారు. వేసవికాలంలో పట్టణ ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు. మిషన్ భగీరథ వారు భవానికి పట్టణ ప్రజల దాహార్తి ని తెచ్చేందుకు సరఫరా చేయాల్సిన 17.23 ఎం ఎల్ డి ల నేటి సరఫరా బదులు కేవలం 46 ఎం.ఎల్‌డిల నీటి సరఫరా జరుగుతుందని ఆయన వాపోయారు. అదేవిధంగా సైనిక్పురి నుండి 5.7 ఎంఎల్‌డి నీటి సరఫరా బదులు కేవలం 5 ఏం.ఎల్.డిల నీటి సరఫరా జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ పరిస్థితులలో భారీ పట్టణ ప్రజలకు మూడు రోజులకొకసారి విడుతలవారీగా నీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవికాలంలో పట్టణంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు 20 లక్షల నిధులను మంజూరు చేయాలని సిడిఎంఏ అధికారులతో కోరడం జరుగుతుందని, ఈ మేరకు నివేదికలను పంపించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వివరించారు. ఎటువంటి పరిస్థితులలో మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించే వారికి ఉపేక్షించేది లేదని తెలిపారు. వినాయక చౌరస్తా నుండి ప్రిన్స్ హోటల్, జగదేవ్ పూర్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రజల ప్రయోజనాల కోసం, వాహనదారుల ప్రయోజనాల కోసం కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్లను ప్రైవేట్ వ్యాపారస్తులు అద్దెలకు ఇచ్చుకోవడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి సంఘటనలు తమ దృష్టికి వస్తే చర్యలకు ఉపక్రమిస్తామని భువనగిరి మున్సిపల్ కమిషనర్ పి. రామానుజుల రెడ్డి స్పెషల్ చేశారు.

కవిత అరెస్ట్ వ్యూహాత్మకమా?

(మొదటి పేజీ తరువాయి)..

కేసు నత్తనడకన కొనసాగుతూ పత్రికలకు మొదటి పేజీ వార్తలుగా కొనసాగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ప్రతిపక్ష నాయకులు, కవిత అరెస్ట్ ఖాయమంటూ ఛాలెంజ్ రాజకీయాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు కృషి చేశారు. ఈ నేపథ్యంలో రెండు సంవత్సరాలుగా వూగిసిలాడుకుంటూ వస్తున్న ఈ స్కాం, పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే ఒక్కరోజు ముందు ఢీల్లి లిక్కర్ స్కామ్ లో ప్రధాన సూత్రధారి కవిత ప్రకటించి బీఆర్ఎస్ రాజకీయ నాయకులను విస్మయం కలిగించింది. ఈ మేరకు ఈడి మెరుపు దాడులు చేసి కవిత ఇంట్లో సోదరులు నిర్వహించి మనీ ల్యాండరింగ్ చట్టం కింద అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించి ఢీల్లికి తరలించుకొనిపోయిన విషయం పాఠకులకు తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల నగార మ్రోగటం, బీఆర్ఎస్ ప్రముఖ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ భారతీయ జనతా పార్టీ విహాత్మకంగా బీఆర్ఎస్, బీజేపీ ఒకటి కాదని తెలంగాణ ప్రజలకు తెలుపడానికే అరెస్టు చేయించిందని రాజకీయ పండితులు పలు విధాలుగా చర్చించుకోవడం విశేషం. అంతేగాక బీజేపీ అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పార్టీని అడ్డుకట్ట వేసేందుకే ఈ పథకాన్ని అమలుపరచిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ హఠాత్ పరిణామాలతో ఉలిక్కిపడ్డ కాంగ్రెస్ పార్టీ కవిత అరెస్ట్ బీజేపీ, బీఆర్ఎస్ కుట్రే అంటూ సుదీర్ఘ ప్రకటనలు జారీ చేస్తుంది. అంతేగాక ఈడి, సిబిఐ, ఐటి వంటి రాజ్యాంగ సంస్థలను అడ్డుపెట్టుకొని భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మకంగా రాజకీయ లబ్ధి పొందేందుకు ఎన్నికల ముందు కవిత అరెస్ట్ తెరపైకి తెచ్చిందని ఆచితూచి నర్మగర్భంగా రాజకీయ ప్రకటనలు చేస్తుంది. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసి సాధించుకున్న ప్రభుత్వాన్ని 10 సంవత్సరాలపాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ఆ పార్టీలో స్తబ్దత ఏర్పాడ్డ విషయం తెలిసిందే. కాగా కవిత అరెస్టు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులలో రోడ్లపైకి వచ్చి నిరసన ధర్నాలు చేపట్టాల్సింది పోయి కొన్ని గంటలపాటు నామమాత్రపు ధర్నాలు చేయడం విస్మయాన్ని కోల్పోతుంది. అంతేగాక గ్రామ గ్రామాన బీఆర్ఎస్ కేడర్ కవిత అరెస్టును ప్రజల్లో లోతుగా తీసుకపోవడంలో విఫలమయ్యారు. గ్రామీణ ప్రాంత ప్రజల విశ్వాసాన్ని మెందుగా ఆకర్షింప చేయలేకపోయారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో గెలుపు ఓటముల మధ్య ఊగిసలాడుతున్న ప్రధాన పార్టీలు ఎన్నో విమర్శలను మూటగట్టుకుని హ్యాట్రిక్ సాధించేందుకు కృషి చేస్తున్నాయి. ఇదిలా ఉండగా మూడు నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న అనంతరం ప్రజల్లో దూసుకుపోతుంది, కాంగ్రెస్ పార్టీ ఆకర్షణ పథకానికి నాంది పలకడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు అధికారకాంక్షతో కాంగ్రెస్ కండువాను కప్పుకొని గులాబీ బాస్‌కు షాక్ మీద షాక్ ఇస్తున్న సంగతి కూడా పాఠకులకు తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ లోపాయికారిగా బీజేపీతో చేసుకున్న ఒప్పందం మేరకే కవితను అరెస్టు చేయించినట్లు బీఆర్ఎస్ ప్రకటనలు గుప్పిస్తూ ప్రజల్లో దూసుకుపోతుంది. ఈ ట్రయాంగిల్ ప్రకటనలు ఏపార్టీకి కవిత అరెస్టు మైలేజ్ పొందుతున్నదో వేచిచూడాల్సిందే.

ఎంఐఎం ట్విస్ట్ రాజకీయాలు

బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో పతంగి ఎంఐఎం పార్టీ కెసిఆర్‌తో సన్నిహితంగా ఉంటూనే, అధికారం కోల్పోయిన అనంతరం ఆ పార్టీ అగ్ర నాయకత్వం కాంగ్రెస్ పార్టీతో సన్ని తంగా మెలగటం రాజకీయ పండితులకు ఆశ్చర్యాన్ని కల్పిస్తుంది. నిన్నటి మొన్నటి వరకు ఎంఐఎం, బీజేపీకి బి టీమ్ గా ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ కూడా ఇటీవల ఆ పార్టీ అగ్ర నాయకత్వంతో సన్నిహితంగా మెలగటం విశేషం. అంతేగాక ఈ పతంగి రాష్ట్రంలో అధికారపక్షంతో కేంద్రంలో బీజేపీ పక్షంతో సన్నిహితంగా వ్యవహరించడం వారి దొంగ రాజకీయాలకు నిదర్శనమని పరిశీలకులు అభివర్ణి స్తున్నారు. ఓటుకు నోటు కేసును నేటికీ ఎదుర్కొంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవిత అరెస్టు పట్ల ఎటు తేల్చుకోలేకపోతున్న ఎంఐఎం ఎన్నికల నాటి వరకు ఎటువంటి పాత్రను పోషించనున్నదో వేచి చూడా ల్సిందేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధికార వాం ఛతో రాజకీయాలను అన్నైతికచర్యలతో కలుషితం చేస్తున్న ప్రధాన రాజకీయ పార్టీలు వారికి నచ్చిన సమయాలలో అన్యా యం, ఆప్రజాస్వామ్యం అంటూ విమర్శలు చేయడం పరిపాటి గా మారిందని ప్రజలు భావిస్తున్నారు. అధికార పార్టీ ప్రత్యక్ష పార్టీగా మారిన మరునాటి నుండి అధికార వాంచతో బడా నేతలు అధికారం లేనిదే బ్రతుకలేమంటూ, షర్ట్ గుండీలు విప్పినంత సమయంలో మరో పార్టీలో కనీస సభ్యత్వం లేకున్నా ఆపార్టీ తీర్థం పుచ్చుకోవటం ఓటర్లకు విస్మయాన్ని కలిగిస్తుంది. ఈ పరిణామాల మధ్య జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో తమ సత్తా చాటాలని కాంగ్రెస్, బీజేపీ మాత్రం తమకు అందివచ్చిన అవకాశాలకు అనుగుణంగా ప్రజా బలం పెంచుకోవాలని అధిక సీట్లలలో విజయం సాధించాలని ప్రయత్నిస్తుంది. బీఆర్ఎస్ పార్టీ మాత్రం చాప కింద నీరుల కవిత అరెస్టును ఎన్నికల ప్రచార అస్త్రంగా చేసుకొని ప్రచారం చేస్తూ లబ్ధి పొంది పూర్వ వైభవం పొందాలని చూస్తున్నది. అందుకోసమే ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించడంలో ఆచితూచి అడుగులు వేస్తుంది. అంతేగాక అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలు, కవిత అరెస్టు రాజకీయంగా ఏ రాజకీయ పార్టీకి లబ్ధి చేకూర్చనున్నయో వేచి చూడాల్సిందే అని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు.

జైతాపూర్ గ్రామాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామాన్ని సోమవారం ట్రైని ఐఏఎస్ అధికారిని కిరణ్మయి సందర్శించారు.లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఫెడ్మినిస్ట్రేషన్ ద్వారా తాను గ్రామాన్ని అధ్యాయానం చేయడానికి రావడం జరిగిందని అన్నా రు.నిజామాబాద్ జిల్లాలోని జైతాపూర్ గ్రామంలో గ్రామంలో ప్రజా జీవనం,నెలకొన్న సమస్యలు,స్టడీ చేసి వాటిపై ప్రత్యేక పరిశీలిన చేయడం జరుగుతుంది అన్నారు.తాను ట్రైని ఐఏఎస్ గా నిజామాబాద్ జిల్లాకు తనని పంపించడం జరిగిందని అన్నారు.అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామానికి రావడం జరిగిం దని,విలేజ్ స్టడీ ఒక అసైన్ మెంట్ లాంటిదన్నమాట అని,ఎక్కడైతే ట్రైనింగ్ చేస్తామో లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఫర్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఒక గ్రామాన్ని బాగా అధ్యాయనం చేయమని తనని పంపించడం జరిగిందని ట్రైని ఐఏఎస్ కిరణ్మయి తెలిపారు.సోమవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామాన్ని అధ్యాయనం చేయడా నికి ఆమె వచ్చారు.ఈసందర్భంగా ట్రైని ఐఏఎస్ కీరణ్మయి విలేకరులతో మాట్లాడుతూ...అంతకు ముందు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామంలోని జనాభా, కలగణన, హెల్త్, ఉపాధి హామీ పనులు, అభివృద్ధి, మహిళా సహాయక (డ్వాక్రా)సంఘాల పని తీరు,పంచాయతీ పరిపాలన తదితర అంశాల గురించి ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ... స్థానికంగా ఉన్న వనరులు, అభివృద్ధి,పరిపాలన పని తీరు ఏస్టేజిలో ఉంది,పురు షులు మరియు మహిళల నిష్పత్తి,దివ్యంగులు ఎంత మంది ఉ న్నారు. ప్రజల నుండి సహాయ సహకారా లు,పాఠశాలల్లో సౌకర్యాలు, ఆరోగ్య కేంద్రాల్లో సౌకర్యాలు,విద్య బోధన, వంటి అనేక అంశాల గురించి ఎంపిడివో గోపాల కృష్ణ, రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ గైని వినోద్,కార్యదర్శి నాగేష్, కార్యదర్శులు,మహిళా సంఘాల సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి వారి నుండి అడగడం జరిగిందని అన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులకు ఎలా సౌకర్యాలు అందిస్తున్నారు, సహకార సంఘాలు రైతులకు ఏవిధంగా దోహదపడుతున్నాయి అని అనే పలు అంశాల గురించి అధికారుల తో చర్చించడం జరిగిందని ఆమె తెలిపారు.గ్రామంలో ఇంకా కొన్ని రోజులు ట్రైనింగ్ కొనసాగుతుందని,గ్రామంలో ఇంకొన్ని

రోజులు పలు అం శాల గురించి అడిగి తెలుసు కుంటామని అన్నారు.తాను గ్రామంలో ఇంకొన్ని రోజులు గ్రామంలో అధ్యయనం చేసి సంబంధిత రిపోర్ట్ ఉన్నత స్థాయి అధికారులకు పంపడం జరుగుతుంది అని ఆమె పేర్కొన్నారు.ఇంకా ఏ స్కి ముల్లో,ప్రాజెక్ట్ ల్లో ఏమేమైతే వెలితి ఉందో వాటిని అబ్జార్వ్ చేయడానికి ఈస్టడీ ఉపయోగపడుతుందని ఆమె అన్నారు.మొదట ట్రైనీ ఐఏఎస్ కిరణ్మయి మండలంలోని ధర్మారం గ్రామాన్ని అధ్యయనం చేయడానికి వెల్లగా ఆ గ్రామంలో జనాభా తక్కువ గా ఉందని,అలాగే గ్రామంలో అన్ని వర్గాల కులాలు లేకపోవడంతో తాను జైతాపూర్ గ్రామాన్ని అధ్యయనం చేసేందుకు ఎంచుకోవడం జరిగిందని ఆమె వెల్లడించారు.తాను జైతాపూర్ గ్రామంలో రెండు మూడు రోజులు గ్రామాన్ని అధ్యయనం చేస్తానని, నిజామాబాద్ జిల్లాలో ఏప్రిల్ నెలాఖరువరకు ఉంటానని ట్రైని ఐఏఎస్ కిరణ్మాయి తెలిపారు.మంగళవారం జైతాపూర్ గ్రామంలో పర్యటించి లోతుగా స్థానిక సమస్యలపైన, మరియు అభివృద్ధిపైన అధ్యయనం చేయడం జరుగుతుంది అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోపాలకృష్ణ, ఆర్ఐ వినోద్,సెక్రటరీలు భాస్కర్ నాగేశ్వరావు, గంగాధర్, రాజు, పద్మ, స్వర్ణలత,కారోబార్ రహేమాన్, శంకర్,తదితరులున్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త కథనానికి స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఇటీవల కాలంలో భువనగిరి పట్టణ పరిధిలో కలిగిఉన్న నిషేధిత వక్ఫ్ బోర్డు భూములలో కొందరు వ్యక్తులు చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై టైమ్స్ ఆఫ్ వార్త ప్రచురిస్తున్న వరుస కథనాలపై ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ స్పందించింది. తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్, సీఈఓ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ భువనగిరి మున్సిపల్ కమిషనర్ తో కలిసి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ఖితపూర్వకంగా కోరారని మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి టైమ్స్ ఆఫ్ వార్తతో సోమ వారం తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ టౌన్ పోలీస్ బలగాల సహాయం తీసుకుని వస్తే ఖచ్చితంగా వక్ఫ్ బోర్డు స్థలాలను పరిరక్షించడమే గాక, అనుమతులు లేని అక్రమ నిర్మాణాలను కూల్చి వేసేందుకు వెనుకాడబోమని తెలిపారు. ఈ మేరకు ఒక వర్డ్ ఇన్‌స్పెక్టర్ టౌన్ పోలీస్‌స్టేషన్ అధికారులతో కలిసి కూల్చివేతల సందర్భంగా పోలీస్ సిబ్బందిని సమకూర్చాలని లిఖితపూర్వక అభ్యర్థనను అందజేసినట్లు సమాచారం. వక్ఫ్ బోర్డు స్థలంలో కొందరు నిర్మించ తలపెట్టిన గుడి నిర్మాణా పనులను ఆపేసినట్లు కమిషనర్ తెలిపారు. అంతేగాక హైదరాబాద్ సమీపంలోని భువనగిరి మునిసిపల్ ప్రధాన రహదారిలో100 ఫీట్ల మున్సిపల్ స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టితే వాటిని నిర్దాక్షణియంగా కూల్చివేయడమే గాక వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేగాక ప్రధాన రహదారుల్లో కలిగిఉన్న వ్యాపారస్తులు చెత్త వేస్త కఠిన చర్యలు చేపట్టడమే గాక ఫైన్ వేయడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన వివరించారు. వేసవికాలంలో పట్టణ ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని వివరించారు. మిషన్ భగీరథ వారు భవానికి పట్టణ ప్రజల దాహార్తి ని తెచ్చేందుకు సరఫరా చేయాల్సిన 17.23 ఎం ఎల్ డి ల నేటి సరఫరా బదులు కేవలం 46 ఎం.ఎల్‌డిల నీటి సరఫరా జరుగుతుందని ఆయన వాపోయారు. అదేవిధంగా సైనిక్పురి నుండి 5.7 ఎంఎల్‌డి నీటి సరఫరా బదులు కేవలం 5 ఏం.ఎల్.డిల నీటి సరఫరా జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ పరిస్థితులలో భారీ పట్టణ ప్రజలకు మూడు రోజులకొకసారి విడుతలవారీగా నీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవికాలంలో పట్టణంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు 20 లక్షల నిధులను మంజూరు చేయాలని సిడిఎంఏ అధికారులతో కోరడం జరుగుతుందని, ఈ మేరకు నివేదికలను పంపించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వివరించారు. ఎటువంటి పరిస్థితులలో మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించే వారికి ఉపేక్షించేది లేదని తెలిపారు. వినాయక చౌరస్తా నుండి ప్రిన్స్ హోటల్, జగదేవ్ పూర్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రజల ప్రయోజనాల కోసం, వాహనదారుల ప్రయోజనాల కోసం కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్లను ప్రైవేట్ వ్యాపారస్తులు అద్దెలకు ఇచ్చుకోవడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి సంఘటనలు తమ దృష్టికి వస్తే చర్యలకు ఉపక్రమిస్తామని భువనగిరి మున్సిపల్ కమిషనర్ పి. రామానుజుల రెడ్డి స్పెషల్ చేశారు.

ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలి

ఇల్లంద గ్రామ కార్యదర్శి రామారావు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కోడ్ నిబంధనలను పాటించాలని ఇల్లంద గ్రామపంచాయితీ కార్యదర్శి రామారావు అన్నారు. సోమవారం గ్రామ పరిధిలో ఉన్న వాల్ పెయింటింగ్, ప్లెక్సీల తొలగింపు కార్యక్రమాన్ని సిబ్బందితో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఎన్నికల నిబంధనలను రాజకీయ ప్రముఖులు, పార్టీలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. గ్రామంలో ఉన్న సుమారు 10 వాల్ పెయింటింగ్, 20 ఫ్లెక్సీలను తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది రాజు, చోటే, వెంకటరమణ, అన్వర్, వేణు, చారి తదితరులు పాల్గొన్నారు.